విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు: ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22.00	...	రు. 25.50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

VISALAANDHRA Phone 6376

ఉదయం

విశాలాంధ్ర

Regd. No. H. 203

సంపుటి 17, సంచిక 113 | విజయవాడ 2—8—1967 బుధవారం [6 పేజీలు 12 పై.

గుణము సొదుపు
పిల్లలాదులు నుపయోగించు
సాధారణము సాకెట్టు తీపు
నంజనగూడు పండ్లపొడి
[illegible] నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అశ్వమంత్ర నరముల బలవృద్ధి టానిక్
ఒజోలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బృంగామలక తైలము
[illegible]

మా స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా ?

కొత్తభూమిశిస్తుబిల్లునుఆంధ్రప్రాంతానికివర్తింపచేసేహక్కుప్రభుత్వానికిలేదు

రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ కె. గోవిందరావుస్పష్టీకరణ

అక్రమ చట్టంక్రింద వసూలుచేసిన శిస్తులు ఎగవేసే ప్రయత్నం తగదని హెచ్చరిక

['విశాలాంధ్ర' విలేకరి]

హైదరాబాద్, ఆగస్టు 1

కొత్త భూమిశిస్తు బిల్లును ఆంధ్ర ప్రాంతానికి వర్తింపజేసే హక్కు ప్రభుత్వానికి లేదు అని కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ కోదుగంటి గోవిందరావు నేడు రాష్ట్ర శాసన సభలో, భూమి శిస్తుబిల్లు ప్రథమ పఠనం సందర్భంలో స్పష్టం చేశారు.

చెల్లనేరదని రద్దు చేయబడిన చట్టంక్రింద వసూలు చేసిన శిస్తులను సైతం ప్రభుత్వం ఎగవేయ జూస్తున్నది అని ఆయన అన్నారు.

భూమిశిస్తు బిల్లుపై ప్రథమ పఠన సందర్భంగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. గోవిందరావు శాసనసభలో చర్చలో పాల్గొంటు ఈ బిల్లు అసామంజసమైనదని అన్నారు. న్యాయశాస్త్ర రీత్యా చూస్తే ఈ బిల్లు అర్థాన్నే మెరదని, దాని పైభాగాన్ని చూస్తే మరింత ఘోరంగా వున్నదని అన్నారు. కనుక, ఈ బిల్లు ఉపసంహరించుకొని హేతుబద్ధంగా, శాస్త్రీయ ప్రాతిపదికపై సర్వే జరిపించి, కొత్త సెటిల్‌మెంటు జరిపించాలనికోరారు. శాస్త్రీయ ప్రాతిపదికపై పన్నుల విధానాన్ని రూపొందించేంతవరకు 1963 నాటికి మునుపున్న పద్ధతినే అమలు జరుపవచ్చని ఆయన అన్నారు.

అదనపు భూమిశిస్తు చట్టాన్ని సుప్రీంకోర్టు చెల్లనేరదని తీర్పునివ్వటం, పేరకు వున్న చట్టంపై హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీచేయటంచూస్తే, ప్రభుత్వం ఎంత తొందరతో తప్పుడు నడవడిని న్యాయశాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తున్నదో స్పష్టమౌతున్నదని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును తప్పించుకు చేసేందుకు తిరిగి నాటకం ఆడవద్దని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

చెల్లని అదనపు శిస్తుచట్టంద్వారా అక్రమంగా వసూలు చేయబడిన మొత్తాలను తిరిగి రైతులకు చెల్లించకుండాను నడిపించాలు చేయకుండానూ ఎగవేసేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తోస్తున్నదని, ఆయన అన్నారు.

భూమిశిస్తును వసూలుచేసే హక్కు ప్రభుత్వానికున్నట్లు తెల్పే కాజులు శ్రీ గోవిందరావు ప్రస్తావిస్తూ, ఈ ప్రకటనను చూస్తే 'పరీక్షలే జరుపకుండా ఫలితాన్ని పరీక్షకుండా హాజరుకాకుండా, పరీక్ష ఫలితాలు ప్రకటించబడినట్లు వుందని' అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో భూమిశిస్తు వసూలు చేసే హక్కు ప్రభుత్వానికి లేదు, భూమిశిస్తు వసూలు చేయటానికి ఒక ప్రాతిపదిక అంటూ ఈ ప్రాంతంలో లేదని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో ఎస్టేట్ సంబంధిత భూమిశిస్తు వసూలు చేసేందుకు చట్టం వున్నదని, కాని ఆంధ్ర ప్రాంతంలో అలాంటిది లేదు. అని ఆయన అన్నారు. రాజ్యాంగంలోని 265 నిబంధన ప్రకారం భూమిశిస్తు వసూలు చేసేందుకు ఒక చట్టం ఉండాలని, ఆంధ్ర ప్రాంతంలో భూమిశిస్తు వసూళ్లకు అలాంటి చట్టమేమీలేదని అన్నారు.

శ్రీ పి. వి. రాజు : [illegible] గోవిందరావు వంటి సభ్యుల సందేహాలు తొలగించేందుకే, ఈ విషయంలో ప్రభుత్వానికి హక్కున్నదంటూ ఒక క్లాజును బిల్లులో పొందుపరిచాము.

శ్రీ గోవిందరావు : [illegible] వుంది, మీరు చెప్పినట్లు [illegible].

(మిగతా 6 వ పేజీలో)

లోకమాన్యుని వర్ధంతి

న్యూఢిల్లీ, ఆగస్టు 1

లోకమాన్య బాల గంగాధర తిలక్ వర్ధంతి సంవత్సరంలో రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ న్యూఢిల్లీలో లోకమాన్యుని విగ్రహానికి పుష్పమాల వేశారు.

తిలక్ విగ్రహంపై పుష్పగుచ్ఛాలు వుంచినవారిలో హోం మంత్రి చావన్, సమాచార మంత్రి కె. కె. షా ప్రభృతులు కూడా వున్నారు.

లోకమాన్యుని కలలను యథార్థం చేయడమే ఆయనకు మనం సమర్పించగల స్మృత్యంజలి అని రాష్ట్రపతి అన్నారు.

పూనాలో

స్వర్గీయ లోకమాన్య బాలగంగాధరతిలక్ 47 వ వర్ధంతిని పూనాలో పలువిధ విధాల [illegible] ప్రజాసంఘాలు జరుపుకొన్నాయి.

తిలక్ ప్రారంభించిన కేసరి కార్యాలయంలో వద్ద ప్రధాన సమావేశం జరిగింది.

నాయకత్వం బహిరంగసభలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించారు.

తిలక్ జన్మస్థలమైన రత్నగిరిలో వరుస దోభ్య [illegible] జరిగి వాటిలో పలువురు వక్తలు ప్రసంగించారు.

పరోక్ష పన్నులపై దర్యాప్తు

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుని డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 1

దేశంలో పరోక్ష పన్నుల భారం ఏమేరకు వున్నదీ దర్యాప్తు చేసేందుకు ఒక సంఘాన్ని నియమించాలి అని నేడు రాజ్యసభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు ఒకరు సూచించారు. నానాటికీ పరోక్ష పన్నుల భారం యిప్పటికే చాలా హెచ్చుగా వుంది. ఇక ఎలాంటి పన్నులు విధించవలదు అని ఆయన చెప్పారు.

ఎ. యస్. పి. సభ్యులు శ్రీ ముల్కా గోవిందరెడ్డి మాట్లాడుతూ, సాధారణ బీమా వ్యాపారాన్ని జాతీయం చేయాలని కోరారు.

స్వతంత్ర పక్ష నాయకుడు శ్రీ దహ్యాభాయ్‌పటేల్ దేశంలో యీనాడు ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడం యీ ప్రభుత్వం తరము కాదని అన్నారు. ప్రణాళికా విధానమూ, బడ్జెట్ విధానమూ దేశాన్ని అధోగతికి యీడ్చాయని ఆయన విమర్శించారు.

జనసంఘ సభ్యుడు కేంద్ర ఉద్యోగుల కోసం మూడో వేతనకమిషన్‌ను నియమించాలనీ, రైల్వే ఉద్యోగులకు ప్రత్యేక వేతనసంఘం ఏర్పాటు చేయాలనీ కోరారు.

డాక్టర్ సప్రూ పి. యస్. 480 తిండి గింజలు [illegible] అవమానకరం తప్పని విమర్శించారు.

రాష్ట్రాల ఆమోదంతోనే గవర్నర్ల నియామకం

నూతన సాంప్రదాయం అవసరమని హర్యానా ముఖ్యమంత్రి

చండీగఢ్, ఆగస్టు 1

ముందుగా ముఖ్యమంత్రులతో సంప్రతించి నమీదట, ఆయా రాష్ట్రాలకు గవర్నర్లను నియమించే ఒక నూతన సాంప్రదాయాన్ని కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టాలి అని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ నేడు విడుదలచేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పూర్వం యిదో విధమైన పద్ధతి ఏదో వుండేది. దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చివున్న నేటి పరిస్థితుల్లో కొత్త సాంప్రదాయాన్ని సృష్టించటం అవసరం. ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెసేతర పక్షాలకు వ్యవహారాలు కలుగకుండా నిర్వహించేందుకూ రాజ్యాంగసంబంధమైన ఉద్రిక్తతలు ఏర్పడకుండా వుండేందుకూ, కేంద్రం గవర్నర్ల నియామకం సందర్భంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఓకసారి సంప్రతించాలి అని శ్రీ సింగ్ చెప్పారు.

హర్యానాకు గవర్నర్‌ను నియమించే విషయం తానీ పక్కనే కేంద్రప్రభుత్వంతో సంప్రతింపులు జరిపిన విషయాన్ని ప్రస్తావించి కొందరు కేంద్రనాయకులు తమ రాష్ట్రంలో (హర్యానా) కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని కూలదోయాలని, కాలక్రమాన్ని వెనుకకు మరలించాలనీ, చూస్తూ వున్నారని శ్రీ సింగ్ విమర్శించారు.

పాకిస్తాన్‌చే భారత వ్యతిరేక చర్యలు

న్యూఢిల్లీ ఆగస్టు 1

పాకిస్తాన్‌లోని భారత దౌత్యోద్యోగులపై పాకిస్తాన్ కఠినమైన నిబంధనలను విధించడంద్వారా వారి సాంఘిక జీవనానికి ప్రతిబంధకం కల్పిస్తోందని విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా నేడిక్కడ లోక్‌సభలో సభ్యులకు తెలియజేశారు.

భారతప్రభుత్వం మనదేశంలోని పాకిస్తాన్ దౌత్య సిబ్బందిపై గూడా అలాంటి చర్యలను తీసుకొనే విషయంపై ఆలోచిస్తోందని ఆయన అన్నారు.

కొందరు సభ్యులు తెచ్చిన సావధాన తీర్మానంపై సమాధానంగా పాకిస్తాన్‌లోని భారత హైకమిషన్‌వారు అక్కడి నిబంధనలు [illegible] భారతదౌత్యోద్యోగుల [illegible] విషయం తమదృష్టికి రాలేదని ప్రకటించారని శ్రీ చాగ్లా చెప్పారు.

భారత దౌత్యోద్యోగులపట్ల చూపాల్సిన మర్యాద కల్పించాల్సిన సౌకర్యాల విషయంలో పాకిస్తాన్ [illegible] ఇవ్వలేదని, అయితే యింకా కొన్ని యిబ్బందులు వారు ఎదుర్కొంటున్నారని శ్రీ చాగ్లా చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందం ప్రకారం ఈ విషయంలో చర్య తీసుకోవాల్సిందని భారత్ పాకిస్తాన్‌ను కోరుతున్నదని [illegible].

భారత వ్యతిరేకత పాకిస్తాన్‌లో పెరుగుతూ [illegible]. పాకిస్తాన్ పత్రికలు చేస్తున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని తాము గమనిస్తున్నామన్నారు.

ఇవన్నీ తాష్కెంట్ ఒప్పందానికి వ్యతిరేకాలు. భారతదేశం పాకిస్తాన్‌తో స్నేహంగా వుండాలనే వాంఛిస్తోంది, కాని పాకిస్తాన్ అందుకు [illegible] కల్పించటంలేదు అని శ్రీ చాగ్లా చెప్పారు.

ఉన్నత స్థాయి సమాలోచనలు జరుగుతున్నవి

కేంద్ర ఉద్యోగుల డి. ఎ కోర్కెపై ప్రధాని సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 1

ధరల పెరుగుదలకు పరిహారంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం పెంచే విషయాన్ని ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో సమాలోచిస్తున్నది అని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య తరపున తనను కలుసుకున్న ఒక ప్రతినిధివర్గంతో చెప్పారు.

తనకు ఉద్యోగులపట్ల పూర్తి సానుభూతి కలదనీ. అయితే దేశం కరువు కాటకాలవల్ల, యితర కారణాలవల్ల చాలా కష్టనష్టాలలో వుందనే యథార్థాన్ని వారు అంగీకరించాలనీ ఆమె అన్నారు.

ఉద్యోగుల ప్రతినిధివర్గం ఆమెకు సమర్పించిన మెమో [illegible] పెరిగిన మేరకు పూర్తి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

అధికధరల అలవెన్సు నవంబరుపై భారం మోపుతుందనే కొన్ని వర్గాల వాదనను వారు తిరస్కరించారు. ధరల పెరుగుదలవల్లనే అధికధరల అలవెన్సు అవసరమౌతున్నదని వారు వివరించారు.

కేరళకు విదేశీబియ్యం నౌకలు

ఎర్నాకుళం, ఆగస్టు 1

10 వేల టన్నుల థాయిలాండ్ బియ్యంతో కొలంబో నుండి వస్తున్న ఒకనౌక కొచ్చిన్ రేవుకు మరలించబడింది. ఆ నౌక ఆగస్టు 5వ తేదీకి కొచ్చిన్ చేరుకుంది. 7 వేల 1 వంద టన్నుల బియ్యంతో ఆస్ట్రేలియా నుండి వస్తున్న మరొక నౌకకూడా ఆగస్టు 7 కు కొచ్చిన్ చేరగలదని తెలుస్తోంది.

నక్సల్‌బరిలో పోలీస్ చర్యలు

సుందరయ్యప్రకటనకు అజయ్‌ముఖర్జీజవాబు

ముఖ్యమంత్రి ప్రకటన విచారకరమని శ్రీ హరేకృష్ణ కోనార్

కలకత్తా, ఆగస్టు 1

నక్సల్‌బరిలో "పోలీసు అత్యాచారాల గురించి" మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య మొన్న తిరువనంతపురంలో చేసిన ప్రకటన, బాధ్యతారహితమైనదని బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ విమర్శించారు.

"బాధ్యతాయుతమైన స్థానంలో వున్న వ్యక్తి ఇటువంటి ప్రకటన చేస్తారని నేను ఊహించలేదు" అని ముఖర్జీ చెప్పారు.

నక్సల్‌బరీ పోలీసు అత్యాచారాలకు కేంద్ర ప్రభుత్వమూ, బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ, గవర్నర్ ధర్మవీరా బాధ్యులని సుందరయ్య తిరువనంతపురంలో అన్నట్లు పి.టి.ఐ. వార్తాసంస్థ నిన్న ప్రకటించింది. బెంగాల్ మంత్రివర్గంలోని మార్క్సిస్టు పార్టీ మంత్రులు ఈ చర్యలకు వ్యతిరేకమని సుందరయ్య అన్నారు.

"కేంద్ర ప్రభుత్వానికిగాని, రాష్ట్రగవర్నరుకుగాని, నక్సల్‌బరి పోలీసు చర్యలతో సంబంధంలేదు" అని బెంగాల్ ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

"ముఖ్యమైన మార్క్సిస్టుపార్టీ నాయకులు భాగస్వాములుగా వున్న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధానాన్ని, హోం మంత్రిగా నేను అమలుజరుపుతున్నాను" అని ముఖర్జీ చెప్పారు.

"ఈ విషయంతో మంత్రివర్గ విధానానికి తాము వ్యతిరేకమని లేక వీకరించటం లేదని మార్క్సిస్టు మంత్రులు బహిరంగంగా ప్రకటించలేదు. అటువంటప్పుడు బాధ్యతను తప్పించుకోవటానికి సుందరయ్య ఎందుకు ఈ బలహీనతను ప్రదర్శించారు?" అని ప్రశ్నించారు.

నక్సల్‌బరీ ప్రాంతంలో తమపార్టీ గాని లేదని సుందరయ్య చెప్పిన సంగతి ప్రస్తావించి, "ఇప్పటిని నిజమే కావచ్చు. కాని నక్సల్‌బరీ ప్రాంతంలో జాతీయ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్న వారిలో చాలామంది ఆయనపార్టీకి చెందినవారే. ఆ వ్యక్తులు యింకా తాము మార్క్సిస్టుపార్టీ వారమేనని చెప్పుకుంటున్నారు. మార్క్సిస్టుపార్టీ జెండాను తమ కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారు.

ముఖ్యమంత్రి ప్రకటనపై శ్రీ కోనార్ విచారం

ముఖ్యమంత్రి విడుదల చేసిన ఈ ప్రకటనపట్ల విచారం వ్యక్తం చేస్తూ బెంగాల్ రెవిన్యూ మంత్రి, మార్క్సిస్టు నాయకుడు అయిన శ్రీ హరేకృష్ణ కోనార్ ఒక ప్రకటన చేశారు.

"నక్సల్‌బరీ పరిస్థితిపై ఆరాత్రే 6 వ

(మిగతా 5 వ పేజీలో)

అస్సాం పునర్వ్యవస్థీకరణ కమిటీ ప్రథమ సమావేశం

గౌహతి, ఆగస్టు 1

అస్సాం పునర్వ్యవస్థీకరణ అధికారిక సబ్ కమిటీ అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా. గౌహతి షిల్లాంగ్‌లలో కమిటీ మొదటిదఫా సమావేశాలు జరిగాక ఢిల్లీకి బయలుదేరారు. రెండవ దఫా సమావేశాలు ఆగస్టు 15 లోగా అస్సాంలో జరుగుతాయని తేదీ నిర్ణయం, రాష్ట్ర ముఖ్యమంత్రి చాలిహాకు వీలుమేటును నిర్ణయించాలని ఆయన పత్రికలవారితో అన్నారు.

మొదటిదఫా చర్చలు తనకు సంతృప్తికరంగా ఉన్నవని శ్రీ మెహతా చెప్పారు.

భూమిశిస్తు రద్దు: ఆదివాసి, హరిజనులకు భూవసతి కల్పన

మధ్యప్రదేశ్‌లో సంయుక్త విధాయక్‌దళ్ నిర్ణీత కార్యక్రమం

భోపాల్ ఆగస్టు 1

భూమిశిస్తును రద్దుచేయాలనీ, రాష్ట్ర ప్రజలలో మూడవ వంతుగా ఉన్న ఆదివాసులకు, హరిజనులకు ప్రభుత్వ భూములు పంచాలనీ, అవినీతిని నిర్మూలించాలనీ తదితర 25 అంశాలుగల కనీస కార్యక్రమాన్ని మధ్యప్రదేశ్‌లో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెసేతరపక్షం సంయుక్త విధాయకదళ్ నేడు ప్రకటించింది.

మ్యాగ్నాచారిత్ర పత్రంతో రెండు కోట్ల [illegible] సంయుక్త దళ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని [illegible].

కనీసకార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణసింగ్ పత్రికలవారికి విడుదల చేశారు.

వ్యవసాయం, ఇరిగేషన్ పథకాల అభివృద్ధికి [illegible] ముఖ్యమంత్రి చెప్పారు.

ఆదివాసులకు, హరిజనులకు, భూమిలేని వ్యవసాయకార్మికులకు [illegible] అన్నారు.

రాష్ట్ర ఖజానా అడుగంటిందని [illegible] వుంటారన్నారు.

అసాధారణ, వరదాధార పరిస్థితుల [illegible] ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని సంయుక్త విధాయక్ దళ్ కార్యక్రమంలో పేర్కొన్నారు.

వారి హక్కులను కాపాడే చట్టాలను సవరించి [illegible] నంవత్సరంగా కాంగ్రెస్ ప్రభుత్వం [illegible] సంయుక్త విధాయక్ దళ్ నిర్ణయించింది. అవినీతి ఆరోపణలపై దర్యాప్తు జరిపేందుకు లోక్‌పాల్, లోకాయుక్తలను ఏర్పాటుచేసి [illegible] విధాయక్ దళ్ కార్యక్రమంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో [illegible] ప్రతిపాదనను సంయుక్త విధాయక్ దళ్ కార్యక్రమంలో నిరాకరించింది.

ధరలను అదుపులో పెట్టేందుకు [illegible] కార్యక్రమంలో పేర్కొన్నారు.

విద్యారంగంలో [illegible] అన్నారు.

[illegible] కార్మిక [illegible] ప్రకటించారు.

ఐ. ఓ. సి. బోనసుపై పారిశ్రామిక వివాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 1

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కార్మికులకు మేనేజిమెంటుకు మధ్య బోనస్ విషయంలో ఉన్న పారిశ్రామిక వివాదాన్ని జాతీయ పారిశ్రామిక న్యాయస్థానం తీర్పుకై కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ పంపింది.

కాంగ్రెసునుండి మరో 8 మంది శాసనసభ్యుల నిష్క్రమణ

మధ్యప్రదేశ్‌లో

భోపాల్, ఆగస్టు 2

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభ్యులు మరో 8 మంది సంయుక్త విధాయకదళ్‌లో చేరటానికి నిర్ణయించారని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణసింగ్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

దీనితో సంయుక్త విధాయకదళ్ బలం 16 కు పెరిగింది. అయితే కాంగ్రెసు నుండి వచ్చిచేరనున్న ఈ సభ్యుల పేర్లను చెప్పటానికి ముఖ్యమంత్రి నిరాకరించారు.

సంయుక్త విధాయకదళ్ మంత్రివర్గంలో నిన్న ప్రమాణం స్వీకరించిన శ్రీ బ్రిజ్‌లాల్ వర్మ, మిగతా మంత్రివర్గంలోని మరి కొందరూ సంయుక్త విధాయకదళ్‌లో చేరనున్నారని పత్రికలవారికి చెప్పారు.

ఉహాన్‌లో మావో బృందానికి శృంగభంగం

తిరుగుబాటును అణచడానికి వెళ్ళిన పారాట్రూప్ సైన్యం బందీ: నౌకా బలగాల తిరోగమనం

హాంకాంగ్, ఆగస్టు 1

ఉహాన్ రాష్ట్రంలో మావో వ్యతిరేక తిరుగుబాటును అణచేందుకు, రక్షణమంత్రి లిన్‌పియావో యిటీవల పంపిన పారాట్రూప్ సైన్యాన్ని ప్రతిఘటనవర్గం పూర్తిగా ముట్టడించి పెద్దమొత్తం బందీ చేయడమే జరిగినట్లు తెలుస్తున్నది, హాంకాంగ్ నుండి వెలువడే 'స్టార్' అనే దినపత్రిక నేడు రాసింది.

ఈ పారాట్రూపర్ల దళానికి అండగా [illegible] వెళ్ళిన నౌకాదళ [illegible] ఉహాన్‌లో యాంగ్సీ నది [illegible] తిరోగమించినట్లు పెకింగ్ వర్గాలద్వారా తెలిసింది అనికూడా యీ పత్రిక రాసింది.

పిడుగుపాటుకు 9 మంది విద్యార్థుల మృతి

టోక్యో, ఆగస్టు 1

మధ్య జపాన్‌లో ఒక పర్వతాన్ని అధిరోహిస్తున్న హైస్కూలు విద్యార్థులలో 9 మంది పిడుగుపాటు మూలంగా మరణించారు. ఇద్దరి జాడ తెలియుటంలేదు.

దాదాపు 50 మంది హైస్కూలు విద్యార్థులు పర్వతారోహణ చేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

'రివిజనిస్టు' సంబారాట్రిహాప్

రెడ్ ఫ్లాగ్ సంపాదకీయం

హాంకాంగ్, ఆగస్టు 1

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని [illegible] కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఒకరని, చైనా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత పత్రిక "రెడ్ ఫ్లాగ్" [illegible] పత్రిక ఒక వ్యాసంలో దూషించింది.

'గ్రామీణవర్గం [illegible] కిందివారు 20 వ తేదీన [illegible] ప్రచురితమైంది.

[illegible] తప్పించుకునేందుకు [illegible] వాళ్ళూ [illegible] [illegible] అని.

'పాశ్చాత్య వాదం' అనేది [illegible] అనే [illegible] కమ్యూనిస్టు [illegible] అని [illegible] ప్రచురించింది.

ప్రధానమంత్రి కరువు సహాయ నిధికి విరాళమివ్వండి

మందులు, దుస్తులు, టిన్నులలో నిలువచేసిన ఆహార పదార్థాలు మున్నగు వాటిని విరాళంగా ఇచ్చినట్లయితే అవి గమ్యస్థానానికి ఉచితంగా విమానంలో రవాణా చేయబడుతాయి.

ఇందుకు సంబంధించిన పూర్తివివరాలకు రాష్ట్రాల రాజధాని నగరాలలోని ఇండియన్ ఎయిర్‌లైన్సు ఆఫీసులనుండి తెలుసుకోవచ్చు.

తపాలా, రైల్వే ఆదాయపుపన్ను, కస్టమ్సు విభాగాలలో రాయితీలుకూడా వుంటాయి.

(ప్రధాన మంత్రి కరువు సహాయక క్యాబినెట్ సెక్రెటేరియట్, రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ.

మాజీసంస్థానాధిపతులకు శ్రీ రాజగోపాలాచారి వత్తాసు

మద్రాసు, ఆగస్టు 1

మాజీ సంస్థానాధిపతుల [illegible] ప్రత్యేక హక్కుల విషయంలో, [illegible] అని స్వతంత్ర నాయకుడు శ్రీ రాజగోపాలాచారి [illegible] పత్రికలో ప్రచురించిన ఒక వ్యాసంలో రాశారు.

ఒప్పందాలను [illegible] సైనిక [illegible]. అలాచేయటం [illegible].

కాంగ్రెస్ పాలకులకు హెచ్చరింపు

[illegible] ప్రభుత్వ [illegible] అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

"[illegible] బాధ్యతను [illegible]. అందుకోసం [illegible] ప్రభుత్వం 'పత్య[illegible] అనే నీతివాక్యాన్ని తన ఆచరణ[illegible] చెప్పుకోవటం [illegible] అని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

మాజీసంస్థానాధిపతులు [illegible] కాంగ్రెస్ [illegible] శ్రీ రాజగోపాలాచారి [illegible] హెచ్చరించారు.

(పి)ల్లాయమ్మ రాసిన ఆకుపల్లిపై అపనిందలు
నేను ఏమి యేం చెయ్యాలి?
శ్రీ శాంతకుమారి [illegible]
మరపురాని కథ
చూసి మీరే చెప్పండి!

విశాలాంధ్ర

కాంగ్రెసు ప్రభుత్వ దివాళాకోరు విధానాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడ్డ తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితులు

రాష్ట్రంలోని వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాస్వామికవాదులు, కార్మిక, మధ్యతరగతి ప్రజలు సమైక్య పోరాటాలకు దిగడమే నేటి కర్తవ్యం

కేంద్రంలోను, రాష్ట్రంలోను అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు గత 20 సంవత్సరాలుగా అవలంబించిన పెట్టుబడిదారీ, భూస్వామ్య అనుకూల, ప్రజా వ్యతిరేక దివాళాకోరు విధానాల ఫలితంగా నేడు ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రంగాలలోను తీవ్ర సంక్షోభం ఏర్పడిందనీ ఈ పరిస్థితుల నుండి బైటపడటానికి రాష్ట్రంలోని వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాస్వామికవాదులు కార్మిక మధ్య తరగతి ప్రజలందరూ సమైక్య పోరాటాలు జరపడమే మార్గమని శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ తమ వ్యాసంలో తెలియజేస్తున్నారు

నేడు మన దేశంలో కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పెట్టుబడిదారీ భూస్వామ్య విధానాల ఫలితంగా తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితి ఏర్పడింది. ఈ ఆర్థిక సంక్షోభం ఆరోజు కారోజుకి యింకా తీవ్ర స్థాయికి పోతోంది. దీని ఫలితాలను మన ప్రజలు ఆహార కొరత, కరువు కాటకాలు, ధరలు విపరీతంగా పెరగటం, నిరుద్యోగం తీవ్రతరం కావటం మొదలగు రూపాలలో అనుభవిస్తున్నారు.

మరొకవైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలోని పరిశ్రమలలోను, ప్రభుత్వ శాఖలలోను రిట్రెంచిమెంటు లాకౌట్లు పరిశ్రమలను మూసివేయటం యీ విధంగా వేలాది కార్మికులను నిరుద్యోగానికి బలిచేయటం మహదేవ్రా సాగిపోతోంది.

పరిస్థితులు యిలా వున్న యీ దశలో కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు పెట్టుబడిదారుల వేతన స్తంభనను పూనుకుంటున్నారు. తత్ఫలితంగా కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగుల యొక్క జీవితాలు మరింత దుర్భరంగా తయారయి. దిన దిన గండంగా రోజులు గడపవలసి వస్తూంది.

పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, తామే సృష్టించిన యీ ఆర్థిక సంక్షోభాన్ని పెట్టుబడిదారీ విధాన పరిధిలోనే "పరిష్కరించ" బూనుకుంటున్నాయి. తత్ఫలితంగా యీ సమస్య పరిష్కారం కాకపోగా, అరోజు కారోజు విదేశీ, స్వదేశీ గుత్త పెట్టుబడిదారీ వర్గాలు మన ప్రజలను విపరీతంగా దోచుకోవడానికి పరిస్థితులు మరింత అనుకూలంగా మారిపోతున్నాయి ప్రజలు యీ దోపిడీ విధానానికి తట్టుకోలేని పరిస్థితులు యేర్పడ్డాయి.

ప్రధానంగా వ్యవసాయిక దేశంగా వున్న మన దేశంలో, అందులో నూ మిగులు ప్రాంతంగా వున్న ఆంధ్రలో కూడా కృత్రిమంగా ఆహార కొరత సృష్టించబడుతోంది. రెండో ప్రపంచ యుద్ధం నుండి విదేశాల నుండి వందల, వేల కోట్ల రూపాయిల ఖర్చుచేసి ఆహార ధాన్యాలు దిగుమతి చేస్తున్నారు.

ప్రతిపక్షాల సూచనకు ప్రభుత్వ నిరాకరణ

ఈ ఆహార సమస్య పరిష్కారానికి ప్రతిపక్షాలు ముఖ్యంగా కార్మికవర్గం కమ్యూనిస్టు పార్టీలు సూచించిన సక్రమ మార్గాలను ప్రభుత్వం నిరాకరిస్తోంది.

అధిక ఆహారోత్పత్తికి వ్యవసాయకారిశ్రకులకు కనీసం బంజర్లు పంపకం కూడా చేపట్ట నిరాకరిస్తున్నారు. నీటి వనరుల అభివృద్ధికి తగు చర్యలు లేవు. ఎరువుల ఉత్పత్తికి, సక్రమ పంపకానికి యేర్పాట్లు లేవు. పైగా ఉత్పత్తయిన ఆహార ధాన్యాల్లో మిగులు ధాన్యాన్ని సేట్ ట్రేడింగ్ ప్రవేశపెట్టి ప్రభుత్వమే కొని సక్రమ పంపకపు యేర్పాట్లు చేయడంలేదు దొంగవ్యాపారుల అధిక లాభాపేక్షకు పేదప్రజలను ప్రభుత్వం బలిచేస్తోంది.

సక్రమమైన ధరలకు వ్యవసాయ పనిముట్లు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జాతీయంగా లేవు.

వ్యవసాయాభివృద్ధికి యీ కనీస చర్యలు తీసుకుంటే ఆహారోత్పత్తి పుష్కలంగా జరగడమే కాక, గ్రామీణ ప్రాంతంలోని ప్రజలలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కరించడానికి అవకాశాలు లేర్పడతాయి. గ్రామాలనుండి పట్నాలకు పొట్ట చేతపట్టుకుని వలసపోయిన శ్రమ శక్తి వారికి పనులు ఏర్పడతాయి

పరిశ్రమల అభివృద్ధికి కృషి శూన్యం

మరొకవైపు మన రాష్ట్రంలో ఉన్న ఖనిజసంపదను, అటవీ సంపదను, ఉపయోగించి పరిశ్రమలను అభివృద్ధిపరచడానికి, కొత్తపరిశ్రమలను స్థాపించడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలూ తీసుకోవడంలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం వాగ్దానాలు చేసిన పరిశ్రమలు గాలి కెగిరిపోతున్నవి. ఆంధ్ర ప్రభుత్వం అవి దగా విలపించడం నేర్చుకుంటోంది. కేంద్రంతో పోరాడి సాధించడంగాని, లేక మన రాష్ట్రంలోనే ఆర్థిక వనరులను సమకూర్చుకుని పారిశ్రామికాభివృద్ధికి పూనుకోవడానికిగాని సాహసించడంలేదు. తత్ఫలితంగా మన ప్రజల అవసరాలు తీరకపోగా, ఆర్థికాభివృద్ధి కుంటుపడి, ప్రజల జీవనస్థాయి విపరీతంగా పడిపోతోంది మరొకవైపున నిరుద్యోగం అమితంగా పెరిగిపోతోంది.

వ్యవసాయకాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి అత్యవసరమైన విద్యుచ్ఛక్తి అభివృద్ధికి పనులుండి కూడా అవసరమగు ప్రాజెక్టుల నిర్మాణం సత్వరంగా చేపట్టకపోవడం. చేపట్టినవి పూర్తి చేయడానికి పూనుకోవడంలేదు

మన రాష్ట్రంలో ఇనుము ఖనిజం, మాంగనీస్, మైకా, బొగ్గు మొదలగు ఖనిజాలు పుష్కలంగా లభిస్తున్నాయి. వాటిని విదేశాలకు ఎగుమతి చేయడంతప్ప, వాటిని ఉపయోగించే పరిశ్రమలు నిర్మాణంలేదు మన రాష్ట్రం నుండి ఖనిజాలే కాదు. అటవీ సంపద, ఆదాయంలో రాష్ట్రానికి మున్సిపల్ గింజలనుండి వ్యాపారసంబంధమగు పొగాకు, వేరుశెనగపప్పు వరకు అన్నీ ఎగుమతి చేయడం, వాటితో తయారయే వస్తువులను దిగుమతి చేసుకోవడం మనకు సంప్రదాయమైంది.

మనకు కేంద్రం వాగ్దానం చేసిన పరిశ్రమలు విశాఖలో మెరైన్ డీజిల్ ఇంజన్ ఫ్యాక్టరీ ఉక్కు కర్మాగారం, జింక్ స్మెల్టింగ్ ఫ్యాక్టరీ, డ్రైడ్రేడ్ గ్యాస్, చిరునాగ్ పరిశ్రమలు, కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారం, రామగుండంలో లోకెంపరేచర్ కార్బొనైజేషన్ ఫ్యాక్టరీ, జోగన్‌లో సూపర్ ప్లాస్ట్ ఫ్యాక్టరీ [illegible] మొదలు పెట్టబడనేలేదు. అయినా ఫ్యాక్టరీ అంకోళన సంవత్సరంగా 32 సంవత్సరాలు లను జరిగినాయి.

భారత్ హెవీ ఎలక్ట్రికల్ ప్లాంట్ సగం మాత్రమే మనకు లభించింది. ఆంధ్ర ప్రజలకు జరుగుతున్న యీ అన్యాయాలకు అంతు కనబడటంలేదు.

మన రాష్ట్రంలో రాగి, సీసం మొదలగు లభ్యమవుటకు లోహాలు లభ్యమవుతున్నాయి వాటిని త్రవ్వి తీయడానికి అవసరమగు పథకాలు లేవు. ఈ లభ్యమవని లోహాల కొరత వల్ల మన దేశంలో పారిశ్రామిక అభివృద్ధికి విపరీతమైన ఆటంకాలు ఏర్పడుతున్నాయి. వీటితో తయారుచేసే యంత్రాలలోని కీలక భాగాలకు, యీ లోహాల దిగుమతికి మనం విదేశాలమీద ఆధారపడక తప్పడంలేదు. వాటి కొరకు కోట్లాది ధనం ఖర్చుపెట్టికూడా అవి సకాలంలో లభ్యంకానందున నష్టపడుతున్న పరిశ్రమలు కూడా వున్నాయి.

ఇవే కాదు, కొండలు ప్రముఖంగా మన రాష్ట్రంలో రకరకాల సహజ సంపద కూడా పుష్కలంగా లభ్యమవుతుందని చెబుతున్నారు. వాటిని కనుగొనడానికి అవసరమగు ప్రయత్నాలు శూన్యం.

మనకున్న వనరులపై ఆధారపడి పారిశ్రామికాభివృద్ధికి పూనుకుంటే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, ప్రజల జీవన ప్రమాణం అభివృద్ధి కావడానికి, తగు అవకాశాలు లేర్పడతాయి.

తప్పులేనటువంటి మోసం

అయితే తప్పు లేదనే సమస్య దీనికి ఆటంకంగా చెప్పడం ప్రజలను మోసం చేయడం తప్ప మరేమీ కాదు. కార్మికవర్గం, కమ్యూనిస్టు పార్టీ, ఇతర ప్రజాస్వామిక పార్టీలు, అర్థిక వనరులకు, బ్యాంకులను జాతీయం చేయాలని, మద్యపాన నిషేధం రద్దు చేయాలని, జమీందార్లు, రాజాలకు యిచ్చే భరణాలు నిలుపు చేయాలని, యింకా అనేక సూచనలు చేస్తూనే వున్నా ప్రభుత్వం వాటిని అనుసరించ నిరాకరిస్తోంది. ప్రజలమీద అదనపు భారాలు వేయకుండా కోట్లాది ధనం యీ విధంగా సేకరించ వీలవుతుంది.

అందువల్ల మన రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికిగాని, వారి సమస్యలను పరిష్కరించడానికిగాని యీ కాంగ్రెసు ప్రభుత్వానికి సమర్థత లేదనేది గత 20 సంవత్సరాల చరిత్ర స్పష్టంగా రుజువుపరిచింది.

ఈ పరిస్థితి గురించి, జూలై 4 నుండి 6 వరకు జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర ప్రదేశ్ కౌన్సిల్ కార్యనిర్వాహకవర్గ సమావేశం స్పష్టం చేసింది. అదే విధంగా జూన్ 24 నుండి 25 వరకు జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గ సమావేశం, కూడా యీ విషయంలో సవివరమైన తీర్మానం చేసింది.

మన రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి పరిష్కార పూనుకోనేని యీ అసమర్థపు కాంగ్రెస్ ప్రభుత్వాలు, తాము సృష్టించిన ఆర్థిక సంక్షోభానికి ప్రజలను బలిచేయడం జరుగుతోంది. సంక్షోభ భారాన్ని సామాన్య ప్రజలనెత్తిపైకి నెట్టి, కాంగ్రెస్ మంత్రులు, తమ ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టే గుత్త పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలు సుఖవంతంగా జీవించగల్గుతున్నారు. తమ పరిపాలనను సుస్థిరం చేసుకోవడానికి, [illegible] అందరికి పన్నుల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, సొంతంగా వారి ప్రాణాలు బలికొనడానికి కూడా వెనుకాడటంలేదు

సృష్టించబడిన ఆహార కొరత

సస్యశ్యామలమైన మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆహారకొరత సృష్టించబడింది. బియ్యం కిలోగ్రాము యొక్క మార్కెటు ధరలను అమ్ముతున్న ప్రాంతాలు కూడా నేడు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నాయి. ప్రభుత్వ కంట్రోలు హైదరాబాద్‌లోనే మిగతవన్నీ కిలోకు రూ. 3.10. ఎరువు కందిపప్పు రు 2.10లు పెసరపప్పు రు. 2.15 లు, చింతపండు రు 5.00 లు దాకా అమ్ముతున్నారు. రేషన్‌షాపుల్లో రావు చుక్కి. పత్తికోటాకిచ్చే బియ్యం 36 పైసలు అమ్ముతున్నారు. కిరసనాయిలు. పెట్రోలు ధరలు ప్రభుత్వమే పెంచివేసింది. కేంద్రప్రభుత్వ బడ్జెట్ పన్ను వసూలుతో పేద ప్రజలు వాడుకునే వస్తువులు, ప్రయాణ చార్జీలు అన్నీ పెరిగిపోయాయి

దీనితోపాటు ఇటువంటి యింకా అనేకం అంతులేకుండా పెరిగిపోయాయి కార్మికుల మధ్య తరగతి ఉద్యోగుల జీవితాలు దుర్భరం అయినాయి.

ధరలు యీ విధంగా పెరుగుతుంటే, వేతనాలు పెంచడానికి జీవన వ్యయ సూచిక ననుసరించి కరువుభత్యంలో పెంపుదల యివ్వడానికి ప్రభుత్వం, యజమానులు నిరాకరిస్తున్నారు. వేతన స్తంభన కార్యక్రమం చేపట్టారు. తత్ఫలితంగా వేతనాలలో కోత అమలు జరుగుతోంది. కరువుభత్యం, వేతనాల పెంపుదల కొరకు ఆందోళన చేసిన కార్మికులు, ఉద్యోగులపై అర్ధం లేని నిర్బంధకాండను అమలుపరుస్తున్నారు. ఈ మధ్య రాష్ట్ర విద్యుత్ బోర్డు ఉద్యోగుల సమ్మెపై ప్రయోగించారు. ఈ మధ్య వారికి సూచనల్ని ఇక్కడతో సాగించిన ఎన్. జి. ఓ. కార్మికుల సమ్మెపై ప్రభుత్వం కొనసాగించిన అణచివేత విధానం ఫలితంగా కార్మికులకు పెద్ద చెప్పవలసింది.

ఇంతేకాదు, వివిధ చిన్న పరిశ్రమలలో కార్మికులకు కనీస వేతనాల కమిటీలు విధించిన వేతనాలు అమలుపరచాలని చట్టరీత్యా అమలు జరపడానికి కూడా ప్రభుత్వం పూనుకోవడంలేదు. పీస్ ఫోర్టు నిర్మాణాలకు వివిధ పరిశ్రమలలో సక్రమంగా అమలుజరపడంలేదు. సిమెంటు, టెక్స్‌టైల్, షుగర్ ఫ్యాక్టరీలలో కూడా వేజ్‌బోర్డు వేతనాలు చట్టరీత్యా యివ్వాలని యాజమానులను, చట్టాలు, అవార్డులు, అగ్రిమెంటు అమలుజరపని యజమానులను ప్రభుత్వం సమర్థిస్తోందంటే కార్మికవ్యతిరేక, ప్రజావ్యతిరేక చర్యలు ప్రభుత్వం ప్రయివేట్ పెట్టుబడిదారులు ఒక్కటై వ్యవహరించడం స్పష్టంగా కనబడుతోంది.

ఈ మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫార్సు చేసిన కరువుభత్యం చూసినా, అలాగే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు పే కమిషన్ సిఫార్సు చేసిన వేతనాల పునర్వ్యవస్థీకరణ చూసినా అర్థమయ్యేదేమంటే, ధరలు విపరీతంగా పెరుగుతున్నా, వేతనాల స్తంభన తప్పదు అనే విషయం. దానినే ప్రయివేట్ యజమానులు తారకమంత్రంగా స్వీకరించి తాము లాభాలు విపరీతంగా పెంచుకుంటున్నా, జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా. వేతనాలు, కరువుభత్యం పెంచకుండా కార్మికుల గొంతులు కోస్తున్నారనడంలో ఎట్టి సందేహంలేదు.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో రిట్రెంచిమెంటు

ఇది ఇలావుండగా మరొకవైపు ఇప్పటికే తీవ్రస్థాయికి చేరుకున్న నిరుద్యోగ సమస్యకుతోడు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు పరిశ్రమలలో రిట్రెంచిమెంట్లు పెద్దయెత్తున ప్రారంభించారు.

ప్రభుత్వం డబ్బు లేదనే సాకుతో ప్రాజెక్టుల పనులు నిలుపుదల చేస్తోంది. రోడ్లు, భవన నిర్మాణం, విద్యుచ్ఛక్తి పనులు నిలుపుదల చేయడంతోనూ, ప్రభుత్వ శాఖలలో 10% వ్యయం తగ్గించే కార్యక్రమం ఫలితంగానూ, వేలాది కార్మికులు, ఉద్యోగులు నిరుద్యోగులవుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆధారంగా చేసుకుని, ప్రయివేట్ పరిశ్రమలలో కూడా యజమానులు రిట్రెంచిమెంటు పథకాలు అమలుజరుపుతున్నారు. ఉదాహరణకు మన రాష్ట్రంలో జౌళి పరిశ్రమలో పెద్దదగు వరంగల్‌లోని ఆజాంజాహి మిల్లులో 500 మందిని రిట్రెంచి చేస్తున్నా ప్రభుత్వం మాట్లాడకుండా చూస్తూనే వుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో యిదివరకే వందలమందిని తగ్గించారు. నేడు 1500 మందిని తగ్గిస్తున్నారు. కనీసం లోగడ సాధించిన జి.ఓ.ల ప్రకారం వారికి గ్రాట్యూటీ, వేరే పనికూడా యివ్వడంలేదు.

ప్రభుత్వ విధానాలు తమ కనుకూలంగా ఉన్న అవకాశం వినియోగించుకుని, తిరుపతి కాటన్ మిల్లు యజమానులు వెయ్యిమంది కార్మికులకు మూడునెలల జీతాలు ఎగవేసి చివరకు మిల్లుమూసివేశారు. ఎంత ఆందోళన చేసినా ప్రభుత్వం మిల్లు మానేజిమెంటును స్వీకరించడానికి తగుచర్యలు తీసుకోవడంలేదు. కార్మికుల ప్రజాస్వామిక, ట్రేడ్ యూనియన్ హక్కులపై దాడిచేస్తూ యూనియన్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యంకల్పించుకుంటూ, తమ కనుకూలమైన యూనియన్ నాయకత్వంలేదనే కారణంతో ఫ్యాక్టరీని లాకౌట్ చేసి 2000 మంది కార్మికులను నిరుద్యోగానికి గురిచేసిన వజీర్‌సుల్తాన్ టుబాకో కంపెనీ చర్యలను ప్రభుత్వం బల పరుస్తోంది. ఇవన్నీ ఉదాహరణలు మాత్రమే. ఇట్టి నిత్యకృత్యాలు కొన్ని పరిశ్రమలలో తయారైనాయి. ఈ విధమైన చర్యలలో ప్రభుత్వం, ప్రయివేట్ యజమానులు ఒక్కటిగానే వ్యవహరించి. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

ఐక్యపోరాటమే శరణ్యం

ఈ స్థితిలో కార్మిక, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఐక్యమై పోరాడడం తప్ప వేరు మార్గంలేదు. ముఖ్యంగా యీ ప్రభుత్వం గుత్తపెట్టుబడిదారీ వర్గాల ప్రజలపై మోపుతున్న భారాలక్రింద నలిగి నశించిపోవడం మాత్రమే జరుగుతుంది. ఆంధ్ర జాతి నిర్వీర్యమై అధోగతి పాలవుతుంది అనువుగా క్రిమి కీటకాలువలె నలిగి నశించడం మానవజాతికే కళంకం తెస్తోంది.

ఐక్యమై ఉద్యమాలు ఎదుర్కొ పోరాడితే కొంతవరకైనా, అంచెలంచెలుగా నైనా హక్కులు సాధించగలం. జాతి భవితవ్యాన్ని తీర్చిదిద్దే బాధ్యత మన ప్రజానీకం తన చేతులలోనికి తీసుకోగలుగుతుంది.

అయితే నేడు ప్రజాస్వామిక సంస్థలు పార్టీ మధ్యవున్న చీలిక ఒక పెద్ద ఆటంకంగా మన రాష్ట్రంలో తయారయింది. దీనిని అధిగమించడానికి గట్టి ప్రయత్నం అన్ని వైపులనుంచి ప్రారంభం కావాలి.

రాష్ట్ర ఎంపలి ప్రభుత్వ ప్రయివేట్ మధ్యతరగతి కార్మిక సంస్థలు కొన్నింటిలోని సంఘాలన్నీ తమ అనుబంధాలతో నిమిత్తం లేకుండా, కార్మికుల హక్కుల కొరకు, వారి జీవన ప్రమాణం పెంచేందుకు ఐక్యపోరాటం సాగించుకోవాలని యున్నారు. దీనికి జూన్ నెలలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గ సమావేశం పిలుపిచ్చియున్నది. వివిధ కేంద్ర కార్మిక సంస్థలు, ప్రజా శాఖలు ఐక్య కార్యాచరణ కొరకు సిద్ధపడుతున్నారు.

[illegible]

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ

వియత్నామ్ స్వాతంత్ర్య పోరాటం : ఉథాంట్ ప్రకటన

వియత్నామ్‌లో నేడు జరుగుతున్నది కమ్యూనిస్టు దురాక్రమణ కాదనీ, విదేశీయులకు, ప్రధానంగా అమెరికనులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న పోరాటమనీ ఐక్య రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ గ్రీన్స్‌బరోలో జరిగిన ప్రపంచ మిత్రుల సంఘ మహాసభలో ఉద్ఘాటించారు

ఉథాంట్ వెలిబుచ్చిన అభిప్రాయాలు, అమెరికా ప్రజానీకంతో సహా ప్రపంచ అభ్యుదయ మానవాళి చాలాకాలంగా వెలిబుచ్చుతున్న అభిప్రాయాలకు ప్రతిబింబంగా ఉన్నవనడంలో ఎట్టి సందేహంలేదు.

వియత్నాం ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను "కమ్యూనిస్టు దురాక్రమణ" నుండి రక్షించడానికే దాదాపు 10 వేల కిలోమీటర్ల దూరంనుండి తాము వియత్నామ్‌కు తమ సైన్యాలను పంపుతున్నామని చెప్పి అమెరికా సామ్రాజ్యవాదులు ప్రపంచ ప్రజలను, తమ దేశ ప్రజలను మోసగించగలమని అనుకున్నారు. కమ్యూనిస్టు "పెనుభూతాన్ని" లేవదీయడం ద్వారా తమ నిజ ఉద్దేశాలను మరుగు పరచుకోగలమని అంచనా వేసుకున్నారు కాని ఎంతోకాలం యీ ముసుగుక్రింద వారు తమ దురాక్రమణ పూరిత ఉద్దేశాలను మరుగుపరచుకో లేకపోయారు

వియత్నామ్ ప్రజల స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని ప్రాదేశిక సమగ్రతను గుర్తించిన జెనీవా ఒప్పందానికి విరుద్ధంగా, పరాయి సైన్యాలు ఏవీ వియత్నామ్ గడ్డమీద అడుగు పెట్టరాదన్న సూత్రాన్ని కాలదన్ని అమెరికా సైన్యాలు దక్షిణ వియత్నామ్‌లో ప్రవేశించాయి. దక్షిణ వియత్నాం ప్రజాపోరాటానికి ఉత్తర వియత్నాం అండగా ఉన్నదనే పేరుతో ఉత్తర వియత్నామ్‌పై కూడా బాంబుదాడులు ప్రారంభించారు

వియత్నామ్ జాతీయ విముక్తి పోరాటాన్ని అణచడానికి అమెరికా సైన్యాలు చేయని ఘోర కృత్యం అంటూ లేదు అన్ని అంతర్జాతీయ సూత్రాలను, యుద్ధ నీతి సూత్రాలను ఉల్లంఘించివారు నరరూప రాక్షసులవలె ప్రవర్తిస్తున్నారు శిశువులను స్త్రీలను హత్యాకాండకు గురి చేస్తున్నారు. గ్రామ గ్రామాలను, పచ్చని పంట పొలాలను భస్మీపటలం చేస్తున్నారు. మంటల బాంబులు, విషవాయువు విష క్రిములు ప్రయోగిస్తున్నారు.

కాని ఇంత బర్బరత్వానికి దిగినప్పటికీ అమెరికా సామ్రాజ్య సైన్యాలు వియత్నామ్ ప్రజల స్వాతంత్ర్య కాంక్షను నాశనం చేయలేక పోయాయి. వియత్నామ్ వీర యోధులు స్త్రీలు, పురుషులు అమెరికా అధునాతన ఆయుధ యంత్రాన్ని, ఎక్కడికక్కడ మట్టుపెడుతున్నారు అమెరికా సైన్యం వియత్నామ్ గెరిల్లాల చేతుల్లో చావుదెబ్బలు తింటున్నది.

మరోవైపున ప్రపంచ మానవ కోటి అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా సమైక్యత వహిస్తోంది. అమెరికాలో సైతం వియత్నామ్ యుద్ధానికి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ఉద్యమం బయలుదేరింది. యువకులు సైన్యంలో చేరడానికి వియత్నామ్ పోవడానికి నిరాకరిస్తున్నారు. వియత్నామ్ యుద్ధంలో అమెరికా వ్యయం, అమెరికా ప్రజల జీవన ప్రమాణాలను దిగజారుస్తోంది.

ఇటీవల జూలై 8,9 తేదీలలో స్టాక్‌హోమ్‌లో వియత్నామ్ మహాసభ జరిగింది ఈ సభలో ఇదివరకు ఎన్నడూ ప్రాగ్దాన నంత మంది అమెరికా ప్రతినిధులు పాల్గొని "ప్రపంచ చరిత్రలో ఎన్నడూ ఎవరూ చేయని ఘోర కృత్యాలను అమెరికన్ సైనికులు వియత్నామ్‌లో చేస్తున్నారని ఇది తమ హృదయాలను కలచివేస్తున్న దనీ" ప్రకటించారు వియత్నామ్ ప్రజలను ఈ మారణహోమం నుండి రక్షించడానికేగాక, అమెరికా ప్రజలు తమ మానవతను, ఆంతస్సులను రక్షించుకోడానికి కూడా ఈ యుద్ధాన్ని వెంటనే ఆపుచేయాలని ఎలుగెత్తి చాటారు

ప్రపంచ ప్రజాభిప్రాయం, అమెరికా ప్రజల అభిప్రాయం ఈ విధంగా ఉన్నప్పటికీ అమెరికా యుద్ధోన్మాదులు వియత్నామ్‌కు అదనపు సైన్యాలను దింపడానికి సన్నాహాలు జరుపుతున్నారు. అమెరికా సైనికులనేగాక అమెరికా దురాక్రమణ యుద్ధంలో భాగస్వాములుగా ఉన్న ఉపగ్రహ రాజ్యాలు థాయిలెండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిలిప్పైన్స్ దక్షిణ కొరియాలనుండి కూడా సైన్యాలను దింపడానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఇటీవలనే తన ప్రత్యేక ప్రతినిధులను ఆదేశాలకు పంపాడు

వియత్నామ్‌లో ఇంతవరకు అమెరికా 4 లక్షల 60 వేలమంది సైనికులను దింపింది. ఇప్పుడు మరో 1 లక్ష 40 వేల సైనికులను పంపాలని వియత్నాంలోని అమెరికా సైన్యాధిపతులు కోరుతున్నారు.

దెబ్బతిన్న మృగంవలె అమెరికా వియత్నాంలో మరోసారి విజృంభించడానికి, యుద్ధాన్ని మరింత విస్తరించడానికి జరిపే ఈ యత్నాన్ని ప్రపంచ శాంత్యభిలాషులైన వారందరూ ప్రతిఘటించి తీరుతారు

యుథాంట్ ప్రకటన అమెరికా యుద్ధోన్మాదుల యుద్ధ విస్తరణ సన్నాహాలకు చెంపపెట్టుగా ఉండే మాట నిజమే, ప్రపంచవ్యాప్తంగా వియత్నాం యుద్ధాన్ని ఆపు చేయాలనే ఆందోళనకు ఎంతో ప్రోత్సాహం ఇచ్చే మాటకూడా నిజమే

